క్లుప్తంగా

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న సంఘం సభ్యులు

టెక్కలి: మండలంలోని పాతనౌపడ గ్రామానికి చెందిన దువ్వాడ తులసీరామ్, నీలిమ దంపతుల కుమారుడు పునీత్‌రాజ్‌కు ఊపిరితిత్తుల్లో సమస్య ఏర్పడింది. దీంతో చిన్నారి వైద్యం కోసం తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్న అభయం యువజన సేవా సంఘం సభ్యులు తమ వంతు సాయంగా రూ.30 వేల ఆర్థిక సాయాన్ని గురువారం చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. చిన్నారి వైద్యం కోసం సంఘం సభ్యులతో పాటు పాతపట్నం బ్లడ్ గ్రూప్ సభ్యులు ఎంతో సహకరించారని సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాస్ వెల్లడించారు. కార్యక్రమంలో ఎల్.కామేశ్వరరావు, డాక్టర్ ఎ.వినోద్, ఎస్.సింహాచలం, ఎ.వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

మండలానికి చేరిన యూనిఫాంలు



యూనిఫాంలు పరిశీలిస్తున్న అధికారులు

ఇచ్ఛాపురం: మండల కేంద్రానికి జగనన్న విద్యా కానుకకు సంబంధించిన యూనిఫాంలు గురువారం చేరుకున్నాయని ఎంఈవో కె.అప్పారావు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 11,165 మంది విద్యార్థులకు వచ్చిన దుస్తులను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భద్రపరిచారు. తరగతులు ప్రారంభమయ్యే నాటికి యూనిఫాంలు విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.

పెళ్లి కుమార్తెకు ఆర్థిక సాయం



పెళ్లి కుమార్తెకు నగదు అందజేస్తున్న వైశ్యసంఘ ప్రతినిధులు

కాశీబుగ్గ: పలాస మండలం బ్రాహ్మణతర్లా గ్రామానికి చెందిన పట్నాన వైకుంఠరావు కుమార్తెకు వివాహం జరుగుతున్న సందర్భంగా వైశ్య సంఘం తరుపున సాయం అందించారు. గురువారం ఉదయం వారి స్వగృహానికి చేరుకొని రూ.27 వేల ఆర్థిక సాయంతో పాటు, చీర, గాజులు, ముస్తాబు సామాన్లు అందించారు. కార్యక్రమంలో కాశీబుగ్గ కళింగ వైశ్య సంఘం అధ్యక్షుడు కోట్ని దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షుడు శ్రీను, యువజన అధ్యక్షుడు కోట్ని విజయ్, కార్యదర్శి మల్లా షణ్ముఖ, పెంట రత్నాకర్, తంగుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌బీఎస్ వైద్యునిగా కిరణ్ కుమార్



కిరణ్‌కుమార్

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి న్యూబోన్ స్టెరిలైజ్ యూనిట్ (ఎన్‌బీఎస్) వైద్యాధికారిగా డాక్టర్ ఉంగ కిరణ్‌కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు.

వృద్ధురాలికి భరోసా



వృద్ధురాలికి రూ.1000 అందజేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: మండలంలోని బొడ్డపాడు గ్రామానికి చెందిన సురేఖా పాణిగ్రాహి అనే వృద్ధురాలికి ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ పింఛన్ కానుక టెక్నికల్ సమస్యతో నిలిచిపోయింది. దీంతో ఎంపీటీసీ మద్దిల పాపారావు సచివాలయంలో అందుకు కారణాలు తెలుసుకొని కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అయితే తిరిగి పింఛన్ పునరుద్ధరించడానికి కొన్ని నెలల సమయం పడుతుండటంతో, తన వద్ద నుంచి రూ.1000లు గురువారం అందజేశారు. పింఛన్ పునరుద్ధరణ అయ్యేవరకు ప్రతినెలా రూ.1000 అందిస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తామాడ మదన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పూజలు



పలాస: అమ్మవారిని దర్శించుకుంటున్న మంత్రి సీదిరి అప్పలరాజు తదితరులు



ఇచ్ఛాపురం: అమ్మవారిని దర్శించుకుంటున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ తదితరులు



కవిటి: అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు



కవిటి: ప్రగడపుట్టుగలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్న దృశ్యం

మందస: పట్టణంలోని వాసుదేవస్వామి ఆలయంలో నరసింహస్వామి జయంతి గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా వాసుదేవుడికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నరసింహస్వామికి అభిషేకం, అర్చన, పుష్పాలంకరణ చేశారు. భక్తులకు వాసుదేవుడు, నరసింహస్వామి దర్శనం కల్పించారు. కాగా ఈనెల 9వ తేదీన వాసుదేవస్వామికి మూలా నక్షత్రయుత అభిషేకం ఘనంగా నిర్వహించనున్నామని అర్చకులు తెలిపారు.

కవిటి: మండలంలోని వివిధ గ్రామాల్లో నరసింహస్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కవిటి, రాజపురం, బొరివంక ఒరియావీధి, బల్లిపుట్టుగ, మాణిక్యపురం గ్రామాల్లో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో భక్తులు పూజలు చేపట్టారు.

సండెమ్మను దర్శించుకున్న మంత్రి

పలాస: మండలంలోని రంగోయి గ్రామంలో కొలువుదీరిన సండెమ్మ దేవతను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గురువారం దర్శించుకున్నారు. గ్రామస్తులంతా కలిసి గ్రామ దేవత దేవాలయాన్ని కొత్తగా నిర్మించారు. ఈ సందర్భంగా సండెమ్మను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య తదితరులు ఉన్నారు.

స్వేచ్ఛావతి సన్నిధిలో కలెక్టర్

ఇచ్ఛాపురం: పట్టణంలో జరుగుతున్న గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ గురువారం దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి, ఉత్సవ కమిటీ సభ్యులు వీరిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు అంకురార్పణ నేడు

మందస: మేజరు పంచాయతీ మందసలో నిర్వహించే అన్నపూర్ణమ్మ గ్రామదేవత ఉత్సవాలకు శుక్రవారం గోదుమ రాయితో అంకురార్పణ చేయనున్నట్లు సంబరాల నిర్వహణ కమిటీ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం జరుగుతుందని, ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రారంభమైన సుదర్శన యాగం

కవిటి: మండలంలోని బల్లిపుట్టుగలో గురువారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న సుదర్శన నారసింహ యాగం ప్రారంభమైంది. దీనిలో భాగంగా యాగశాల సంప్రోక్షణ నిమిత్తం పవిత్ర సముద్ర జలాలు, నదీ జలాలను తీసుకొచ్చే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పూజల్లో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ పాల్గొన్నారు.

అసిరి పోలమ్మ ఉత్సవాలు

కవిటి: మండలంలోని నెలవంక గ్రామ దేవత అసిరి పోలమ్మ అమ్మవారి ఆలయ ప్రతిష్ఠ ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్సవాల్లో ఎమ్మెల్సీ నర్తు రామారావు, చామంతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా వైశాఖ మాస కల్యాణోత్సవాలు

కవిటి: మండలంలోని ప్రగడపుట్టుగ కోదండరామస్వామి ఆలయం, కవిటిలో వెలసిన పట్టాభిరాముని ఆలయంలో వైశాఖమాస తిరుక్కల్యాణోత్సవాలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా ప్రగడపుట్టుగ కోదండ రామాలయంలో బల్లెడ ఎర్రప్ప, విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో లోకకల్యాణార్థం విశేష హోమాలు, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.



కవిటి: పూజల్లో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు



కవిటి: బొరివంక ఒరియా వీధిలో పూజలందుకున్న నరసింహస్వామి



మందస: నరసింహస్వామికి అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

శాశ్వత భూహక్కుతో మేలు



శాశ్వత భూహక్కు పట్టాలు అందజేస్తున్న దృశ్యం

మందస: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంతో మేలు జరుగుతుందని కుంటికోట సర్పంచ్ దుంపల వైకుంఠరావు, ఎంపీటీసీ వాయిలపల్లి మాధవరావు అన్నారు. మండలంలోని కుంటికోట పంచాయతీ పరిధిలోని రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పని చేస్తోందన్నారు. వ్యవసాయ రంగంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్పులు తీసుకువచ్చి, అన్నదాతకు న్యాయం చేస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దుంపల లింగరాజు, మాజీ ఎంపీటీసీ కంచరాన గోపినాథం, కిల్లి లక్ష్మణరావు, కొర్ల పాపారావు, వాయలపల్లి లచ్చయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పని చేయకుండానే వేతనం



ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులు

- ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ నిర్వాకం

సంతబొమ్మాళి: ఉపాధి పనులకు వెళ్లకుండానే కొంతమంది ఖాతాలకు వేతనాలు జమ అవుతుండడమే కాకుండా, మైనర్ అయినటువంటి తన కుమారుడికి సైతం ఉపాధి వేతనాలు వచ్చేలా అవినీతికి పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ నిర్వాకం వెలుగులోకి వచ్చింది. నౌపడ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న బొమ్మాళి రామారావుకు (జాబ్ కార్డు నంబర్ 030023) జీతంతో పాటు కూలీ కూడా తన అకౌంట్‌లో ప్రతినెలా జమ అవుతోంది. ఇతడికి 2019 నుంచి 2022 వరకు రూ.7,397ల ఉపాధి వేతనాలు జమయ్యాయి. అంతటితో ఆగకుండా 18 ఏళ్లు నిండని తన కుమారుడు ఉపాధి పనులు చేస్తున్నట్లు నమోదు చేయడంతో అతనికి సైతం ఉపాధి వేతనం జమ అవుతోంది. అంతేకాకుండా గ్రామంలోని కొంతమంది పేరు ఉన్న నాయకులతో ఒప్పందం చేసుకొని, వారు పనులకు రాకపోయినా మస్టర్లు వేస్తున్నారు. ఫలితంగా వారి ఖాతాల్లో వేతనాలు జమ అవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై డ్వామా ఏపీడీ మురళీకృష్ణ మాట్లాడుతూ విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- చీపుర్లపాడులో గడప గడపకూ మన ప్రభుత్వం



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చీపుర్లపాడు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీ, మండల కో–ఆప్షన్ సభ్యుడు రంజాన్ రాజుబాయ్, సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జి గెద్దవలస నాగభూషణరావు, సర్పంచ్‌లు నేతింటి అప్పలస్వామి, నూక సత్యరాజ్, దుంపల మురళి, సుంకరి జనార్ధన, బొడ్డు వెంకటరమణ, రెడ్డి లక్ష్మణ, బమ్మిడి శ్రీనివాస్, అక్కురాడ సురేష్, ఎంపీటీసీలు బొడ్డు అప్పన్న, బొడ్డు చెంచు, పిట్ట లచ్చుమయ్య, హనుమంతు దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం



రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని జాడుపూడి గ్రామంలో రూ.4 లక్షల అంచనా వ్యయంతో సుమారు 110 మీటర్ల సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ పలికల ద్రాక్షాయణి ఆధ్వర్యంలో గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు జామి జయ, వైఎస్సార్‌సీపీ నేత పలికల జయరాం, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, దుర్గాసి ధర్మారావు, జామి నూకయ్య, పిలక చిన్నబాబు, పిలక కృష్ణారావు, పిలక మోహన్‌స్వామి పాల్గొన్నారు.

‘రక్తహీనతతో బాధపడకూడదు’



మాత్రలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: రక్తహీనతతో చిన్నారులు బాధపడకూడదని బిర్లంగి పాఠశాల హెచ్‌ఎం వాసంతి పట్నాయక్ అన్నారు. గ్రామంలో ఆశ కార్యకర్త గులాబీ రౌళోతో కలసి చిన్నారులకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు గురువారం పంపిణీ చేశారు. ప్రభుత్వం ఉచితంగా అందించే బలవర్ధకమైన మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

పౌష్టికాహారంతో క్షయవ్యాధి నివారణ

కొత్తూరు: క్రమం తప్పకుండా మందులు వాడుతూ సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల క్షయవ్యాధి సకాలంలో నయమవుతుందని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు చైతన్య, చిన్మయిరావ్ అన్నారు. కొత్తూరు మండలం కురిగాం పీహెచ్‌సీ పరిధిలోని క్షయ బాధితులకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని పలు స్వచ్ఛంద సంస్థలు, ట్రస్టుల సహకారంతో సమకూర్చిన పౌష్టికాహారం కిట్లను క్షయ బాధితులకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి టీబీ ముక్తా భారత్ అభియాన్ ద్వారా కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొత్తూరు మండల కన్వీనర్ పాగిరి రవి, కురిగాం పీహెచ్‌సీ ఈవో బుజ్జిబాబు, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు సత్యనారాయణ, పి.చైతన్యకుమార్, పవన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుతో బహుళ ప్రయోజనాలు



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

కొత్తూరు: రైతులు నవధాన్యాలు సాగు చేయడం వల్ల బహుళ ప్రయోజనాలు పొందవచ్చని కొత్తూరు వ్యవసాయ సబ్ డివిజన్ యాంకర్ బాబాజి అన్నారు. వ్యవసాయ శాఖ రైతు సాధికారిత సంస్థ ఆధ్వర్యంలో గురువారం కొత్తూరులో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులతో నవధాన్యాలు సాగుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవధాన్యాలు సాగు చేయడం వల్ల భూమి సారవంతమవుతుందన్నారు. అధిక దిగుబడులు పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఎంటీ సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల చైతన్యంతోనే పల్లెల అభివృద్ధి

జి.సిగడాం: మహిళల చైతన్యంతోనే పల్లెలు అభివృద్ధి సాధిస్తాయని ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు అన్నారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వాన ప్రమీలరాణి ఆధ్వర్యంలో లోకోస్ యాప్‌పై సీసీలకు శిక్షణా తరగతులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణంనాయుడు మాట్లాడుతూ స్వయం శక్తి సంఘాల సభ్యులు లావాదేవీలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించిన సభ్యులకు ప్రత్యేక రుణాలను అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ప్రతి గడపలో సంతోషాలు



సంక్షేమ పథకాలు వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- బేసి రామచంద్రాపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం

సోంపేట: వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రంలోని ప్రతి గడపలో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని బేసి రామచంద్రాపురం పంచాయతీ పరిధి బేసిరామచంద్రాపురం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్‌రెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎస్.బాబూరావు, పార్టీ నాయకులు బుద్దాన శ్రీకృష్ణ, హైమావతి, పొందూరు గున్నయ్య, సీపాన రమేష్, తామాడ మోహన్, కోట్నీ శ్రీను, బి.ఢిల్లీరావు, ఎల్.జానికిరాం తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ మన ప్రభుత్వం నేడు



సన్నాహక సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

పలాస: మండలంలోని మారుమూల గిరిజన పంచాయతీ లొత్తూరులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు తెలియజేశారు. ఈ మేరకు ఆ గ్రామంలో సన్నాహక సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, సచివాలయాల కన్వీనర్ దువ్వాడ రవి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొర్ల సంతోష్, లొత్తూరు సర్పంచ్ సీమోన్, మాజీ సర్పంచ్ సవర మోహన్‌రావు పాల్గొన్నారు.

వివరాల నమోదు వేగవంతం



కంచిలి: మాట్లాడుతున్న కో–ఆర్డినేటర్ మోహనరావు



టెక్కలి: మాట్లాడుతున్న అధికారులు

టెక్కలి: స్వయం సహాయక సంఘాలు, గ్రామైక్య సంఘాల పొదుపు వివరాలను వేగవంతంగా లోకాస్ యాప్‌లో నమోదు చేయాలని స్త్రీనిధి ఏజీఎం సత్యనారాయణ సూచించారు. ఈ మేరకు స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామైక్య సంఘాల సహాయకులకు గురువారం నుంచి శిక్షణా తరగతులు ప్రారంభించారు. గ్రామైక్య సంఘాల పొదుపు, అప్పుల వివరాలు, సామాజిక ఆర్థిక, జీవన పరిస్థితుల వివరాలను ఒకేచోట పొందుపరిచే విధంగా యాప్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. శిక్షణ తరగతులను ఈనెల 8 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏసీ ఎస్.శ్రీరాములు, ఏపీఎం జి.నారాయణరావు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు జయలక్ష్మి, కోశాధికారి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: లోకాస్ యాప్‌పై శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సోంపేట క్లస్టర్ ఏరియా కో–ఆర్డినేటర్ కె.మోహనరావు తెలియజేశారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సిబ్బందికి గురువారం నుంచి ఈ విషయమై శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యుల పూర్తి సమాచారాన్ని వారి ఆధార్ డేటా ఆధారంగా యాప్‌లో పొందుపరచాలన్నారు. పారదర్శకంగా ప్రతి మహిళా పొదుపు, రుణం, బీమా, వారి జీవనోపాధి, ప్రభుత్వం అందిస్తున్న వివిధ రాయితీలు, పథకాలు, తదితర అంశాల సమాచారం ఒకేచోట ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక ఏపీఎం పి.ఉమారాణి, ఎల్‌సీ కె.రాము తదితరులు పాల్గొన్నారు.